డీపీఆర్వో బాధ్యతల స్వీకరణ

లక్ష్మణ్ కుమార్

జగిత్యాల, జూన్ 22: జిల్లా డీపీఆర్వోగా విధులు నిర్వర్తించిన భీమ్ కుమార్ ఇటీవల బదిలీ కాగా, ఆయన స్థానంలో కరీంనగర్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న లక్ష్మణ్ కుమార్‌కు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ బీ సత్యప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల రూరల్, జూన్ 22: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారు సివిల్ సర్వీసెస్ పరీక్షకు ఇచ్చే ఉచిత శిక్షణ కోసం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీలు జూలై 10లోగా వెబ్‌సైట్ www.tgstudycircle .co.inలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఉచిత భోజన, వసతి సౌకర్యాలతో పాటు 10నెలలు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు స్టడీ సర్కిల్ సెల్ నంబర్ 99592 64770లో సంప్రదించాలని కోరారు.

సీఐల బదిలీ

జగిత్యాల కలెక్టరేట్/మెట్‌పల్లి, జూన్ 22: జగిత్యాల రూరల్, మెట్‌పల్లి సీఐలను బదిలీ చేస్తూ మల్టీజోన్-1 ఐజీ రంగనాథ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాల రూరల్ సీఐగా వై కృష్ణారెడ్డి, మెట్‌పల్లి సీఐగా ఎన్ నిరంజన్‌రెడ్డికి పోస్టింగ్ ఇవ్వగా, జగిత్యాల రూరల్, మెట్‌పల్లి సీఐలుగా విధులు నిర్వర్తిస్తున్న ఆరిఫ్ అలీఖాన్, నవీన్‌ను మల్టీజోన్-1 ఐజీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

కోరుట్ల, జూన్ 22: పట్టణ పోలీస్ స్టేషన్‌ను శనివారం ఎస్సీ అశోక్‌కుమార్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కేసుల నమోదు, పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీఐ సురేశ్‌బాబు, ఎస్ఐ కిరణ్ కుమార్, పోలీసులు ఉన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- బాధిత కుటుంబానికి పార్టీ బీమా చెక్కు అందజేత

శ్రీనివాస్ కుటుంబసభ్యులకు బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

రాయికల్, జూన్ 22: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త అంకతి శ్రీనివాస్ ఇటీవల మృతిచెందగా పార్టీ తరపున ప్రమాద బీమా కింద రూ. 2 లక్షలు మంజూరయ్యాయి. కాగా, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ శనివారం శ్రీనివాస్ ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు బీమా చెక్కు అందజేశారు. గ్రామానికి చెందిన మహిళా కార్యకర్త చందా రాధ ప్రమాదవశాత్తు గాయపడగా వెళ్లి పరామర్శించారు. రాయికల్‌కు చెందిన కాకర వెంకటరెడ్డి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా నిలుస్తున్నదని, రాష్ట్రంలో బలమైన కార్యకర్తలు గల పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో 53 వేల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. రామారావుపల్లి బ్రిడ్జి పనులు పూర్తయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, ప్యాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు నేరటి శ్రీనివాస్, నాయకులు అచ్యుత రావు, నారాయణ గౌడ్, ప్రతాప్ రెడ్డి, నాయిని శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ చంద్రశేఖర్, కొల్లూరి వేణు, రఘునాథ్, రాజేందర్ గౌడ్, రొట్టె శ్రీనివాస్, రుక్కుబాయ్, లతికా, అనిల్, సోమయ్య, కనకయ్య, ప్రవీణ్, భూక్యా లక్ష్మి, గంగాధర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డివి మోసపూరిత వాగ్దానాలు

- ఆయనకు బెదిరించడం, డబ్బులు వసూలు చేయడం వెన్నతో పెట్టిన విద్య
- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్

మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

కోరుట్ల, జూన్ 22: సీఎం రేవంత్‌రెడ్డి రైతులు, మహిళలకు ఇచ్చినవన్నీ మోసపూరిత వాగ్దానాలేనని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శించారు. బెదిరించడం, సాయంత్రానికి పైసల్ వసూలు చేసి సెటిల్‌మెంట్లు చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని ఆరోపించారు. ఆయన ఇతర పార్టీల ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి తీసుకోవడం ద్వారా బీజేపీకి దారులు తెరుస్తున్నారని, రాబోయే రోజుల్లో తెలంగాణలో తమ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పారు. కోరుట్ల లోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరయ్యారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో మౌలిక వసతులు, తాగు, సాగునీరు, కరెంట్ కష్టాలతో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రేవంత్‌రెడ్డి బీజేపీలోకి వస్తానంటే స్వాగతిస్తామని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. నీట్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించిందన్నారు. చెక్కర ఫ్యాక్టరీలను తెరిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంతో రైతులు పోరాటం చేస్తే మద్దతుగా నిలుస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు, నాయకులు బోగ శ్రావణి, డాక్టర్ రఘు, రుద్ర శ్రీనివాస్, సుఖేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

శిథిలాలను ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్న మున్సిపల్ అధికారులు

కూలిన పాఠశాల ప్రహరీ

మెట్‌పల్లి, జూన్ 22: పట్టణంలోని బంటుపేట జడ్పీ ఉన్నత పాఠశాల ప్రహరీ శుక్రవారం రాత్రి కురిసిన వానకు తడిసి కూలింది. ప్రహరీ శిథిలాలు పెద్దమ్మ ఆలయానికి వెళ్లే రహదారిపై, డ్రైనేజీలో పడ్డాయి. శనివారం మున్సిపల్ సిబ్బంది ఎక్స్‌కవేటర్‌తో శిథిలాలను తొలగించారు. రహదారిపై రాకపోకలను, డ్రైనేజీని పునరుద్ధరించారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, సిబ్బంది ముజీబ్, ప్రధానోపాధ్యాయుడు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ప్రతిభ

ఇబ్రహీంపట్నం, జూన్ 22: మండలంలోని గోదూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి బండి నవ్యశ్రీ తయారు చేసిన ప్రదర్శన ఇన్‌స్పైర్ మనక్ జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు బండారి మధు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 15, 16 తేదీల్లో జరిగిన ఇన్‌స్పైర్ మనక్ రాష్ట్రస్థాయి పోటీల్లో నవ్యశ్రీ వ్యక్తులకు అనుగుణంగా అడ్జస్ట్ చేసుకునేటువంటి పోడియం తయారు చేసి ప్రదర్శించగా రెండో స్థానంలో నిలిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. నవ్యశ్రీని ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

తుర్కాశీనగర్‌ను సందర్శించిన ఎమ్మెల్సీ

చిన్నారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల, జూన్ 22: జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి అనుబంధ గ్రామం తుర్కాశీనగర్ పిల్లలు గత గురువారం నిజామాబాద్ ప్రధాన రహదారిపై 2 కిమీ నడుస్తూ తాటిపల్లి పాఠశాలకు వెళ్తున్న పిల్లలను చూసి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడారు. మీ ఊరిలో స్కూల్ లేదా అని అడుగగా లేదని చెప్పారు. రహదారిపై రోజూ నడుచుకుంటూ పాఠశాలకు వెళ్తున్నామని తెలుపడంతో, త్వరలోనే మీ ఊరుకు వచ్చి అక్కడే స్కూల్ పెట్టిస్తానని మాట ఇచ్చారు. ఈ క్రమంలో శనివారం ఉదయం ఆయన తుర్కాశీనగర్‌ను అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆ ప్రాంత పెద్దలతో, పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రస్తుతం స్కూల్ నడపడానికి గదులు ఏర్పాటు చేసి 3 నెలల్లో పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం, ఐదో తరగతి వరకు పాఠశాల, విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేయిస్తానని చెప్పారు. ఆరో తరగతి పిల్లలు తాటిపల్లి హైస్కూల్ వెళ్లడానికి ఉచిత రవాణా సదుపాయం కల్పిస్తానని తెలిపారు. కాగా, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

జర్నలిస్టుల పిల్లలకు మీడియా అకాడమీ చేయూత

జగిత్యాల, జూన్ 22: మరణించిన జర్నలిస్టుల పిల్లలకు చేయూతనందించేందుకు తెలంగాణ మీడియా అకాడమీ ముందుకొచ్చిందని మీడియా అకాడమీ కార్యదర్శి ఎస్ వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మరణించిన జర్నలిస్టుల పిల్లలకు ప్రతి నెలా రూ. వెయ్యి చొప్పున ట్యూషన్ ఫీజు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరానికి (2024-25) సంబంధించి బోనఫైడ్ సర్టిఫికెట్ల వివరాలతో ఈ నెల 28లోగా సెక్రటరీ తెలంగాణ మీడియా అకాడమీ ఇంటి నంబర్ 5-9-166 చాపల్ రోడ్డు, నాంపల్లి, హైదరాబాద్-500001 చిరునామాకు రిజిస్టర్ పోస్టు ద్వారా దరఖాస్తు పంపాలని తెలిపారు.

ఎస్సీని కలిసిన నాయకులు

మెట్‌పల్లి, జూన్ 22: జిల్లా ఎస్సీ అశోక్‌కుమార్‌ను టీపీసీసీ ప్రతినిధి కల్వకుంట్ల సుజీత్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీని కలిసిన వారిలో కిసాన్ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ వాకిటి సత్యంరెడ్డి, నాయకులు కూన గోవర్ధన్, అందె మారుతి తదితరులున్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మల్యాల, జూన్ 22: మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలో 13 క్వింటాళ్ల రేషన్ బియ్యం వాహనంలో తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ అబ్దుల్ రహీం తెలిపారు. వాహనం సీజ్ చేసి, గుంజపడుగు గ్రామానికి చెందిన గంధం చందుపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తహసీల్ కార్యాలయం ఎదుట నిలిచిన వర్షపు నీరు

చినుకు పడితే చిత్తడే

మెట్‌పల్లి పట్టణంలోని తహసీల్ కార్యాలయం ఎదుట వర్షపు నీరంతా నిలిచి ఉండడంతో కార్యాలయానికి వచ్చిపోయే ఉద్యోగులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కార్యాలయం ఎదుట వర్షపు నిలిచి ఉండకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. -మెట్‌పల్లి/మెట్‌పల్లిరూరల్, జూన్ 22

అంజన్నను దర్శించుకున్న ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

విఠల్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న టీఎన్జీవోస్ నాయకులు

మల్యాల, జూన్ 22: కొండగట్టు ఆంజనేయస్వామి వారిని తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విఠల్ శనివారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన తదుపరి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. విఠల్‌కు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్, కార్యదర్శి మిర్యాల నాగేందర్‌రెడ్డి, కోశాధికారి సాహిద్ పుష్పగచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జగిత్యాల, జూన్ 22: పట్టణంలో వంజరి సంఘం అధ్యక్షుడు నవ్వాతు ఆంజనేయులు తల్లి గంగు మృతి చెందగా శనివారం బాధిత కుటుంబసభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు. అలాగే, 8వ వార్డుకు చెందిన మనోహర్ రావు గుండెపోటుతో మరణించగా, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ దామోదర్ రావు, వార్డు అధ్యక్షుడు గంగాధర్, ఆర్ఎంపీ గోపి, కృష్ణారావు, ధరూర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్, నాయకులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మహిళ శక్తి కార్యక్రమంపై అవగాహన

జగిత్యాల, జూన్ 22: మహిళా సంఘాల అభ్యున్నతి, ఆర్థిక పురోగతికి మహిళ శక్తి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని డీఆర్డీవో సంపత్ రావు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా సమాఖ్య కార్యాలయంలో శనివారం ఐకేపీ ఏపీఎంలు, సీసీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళ శక్తి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో సంపత్ రావు మాట్లాడుతూ, మహిళ శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఆహార శుద్ధి కేంద్రాలు, క్యాంటీన్లు ఏర్పాటు చేసేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. జిల్లా ఏపీడీ చరణ్‌దాస్ మాట్లాడుతూ, బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి రుణాలు, కొత్త సంఘాల ఏర్పాటు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో జిల్లా డీపీఎంలు విజయలక్ష్మి, మల్లేశం, మానిక్‌రెడ్డి, వెంకటేశ్, వనజ, తదితరులు పాల్గొన్నారు.

శిశు గృహాలను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న సీనియర్ సివిల్ జడ్జి ప్రసాద్

జగిత్యాల రూరల్, జూన్ 22: పట్టణంలోని బాల సదన్ శిశు గృహాలను శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి ప్రసాద్ సందర్శించారు. బాల సదన్‌లో సౌకర్యాలను పరిశీలించి, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చంద్రమోహన్, సతీశ్, ఆర్ విజయకృష్ణ, డీఎల్ఎస్ఏ సూపరింటెండెంట్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో హరితహారం

మొక్క నాటుతున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నర్సింగరావు, ఉపాధ్యాయులు, తదితరులు

కోరుట్ల, జూన్ 22: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు మొక్కలు నాటారు. అంతకుముందు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ వనిత, కౌన్సిలర్లు సజ్జు, నాగభూషణం, ప్రధానోపాధ్యాయుడు భూమయ్య, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

జిల్లా వైద్యాధికారికి సత్కారం

కోరుట్ల, జూన్ 22: పట్టణంలోని అయ్యప్ప గుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం జిల్లా వైద్యాధికారి సమీయెద్దీన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైద్యుడు అనిల్‌కుమార్, సూపర్‌వైజర్లు ధనుంజయ్, మజీద్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జేఎన్టీయూ పరీక్ష కేంద్రం పరిశీలన

జేఎన్టీయూలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

కొడిమ్యాల, జూన్ 22: మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూలో సోమవారం నుంచి నిర్వహించే టీజీపీఎస్‌సీ పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లను అదనపు కలెక్టర్ రాంబాబు శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బడె రాజమణి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. కాగా, కళాశాలలో ఆదివారం నీట్ పీజీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలిపారు.

లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో రద్దీ

ధర్మపురి, జూన్ 22: ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు మొదట గోదావరి నదిలో స్నానాలు ఆచరించి, స్వామి వారిని దర్శించుకున్నారు.

బోనాల పండుగ ఏర్పాట్ల పరిశీలన

కోరుట్ల, జూన్ 22: పట్టణంలోని పూల్ వాగు సమీపంలో పోచమ్మ, మహాలక్ష్మీ ఆలయ పరిసరాల్లో శనివారం చేపట్టిన పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ తిరుపతి పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ పరిసరాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని కమిషనర్ తెలిపారు. ఇక్కడ శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మేడిపల్లి, జూన్ 22: భీమారం మండలం రాజలింగంపేట గ్రామానికి చెందిన గుగ్గిళ్ల ఎరన్న ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబసభ్యులను శనివారం విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఆయన వెంట భీమారం, మేడిపల్లి కాంగ్రెస్ మండలాధ్యక్షులు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, ఏనుగు రమేశ్‌రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌గా చిరంజీవి

జగిత్యాల అర్బన్, జూన్ 22: జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌గా రాయికల్ ఎంపీడీవో చిరంజీవికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జగిత్యాల మున్సిపల్ కమిషనర్ అనిల్ బాబు దీర్ఘకాలిక సెలవులో ఉండగా, చిరంజీవికి అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా, శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

పాస్ట్‌ఫుడ్ సెంటర్లలో తనిఖీలు

మెట్‌పల్లి, జూన్ 22: పట్టణంలోని పాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటళ్లలో శనివారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో శానిటేషన్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పరిశుభ్రత పాటించాలని, వ్యర్థపదార్థాలను మున్సిపల్ వాహనంలో వేసి పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని సూచించారు. పలు సెంటర్లలో ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని రూ. 4 వేల జరిమాన విధించారు. శానిటరీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, విష్ణు, ముజీబ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

మేడిపల్లి, జూన్ 22: భీమారం శివారులో శనివారం ఏడుగురు పేకాడుతుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ శ్యామ్‌రాజ్ తెలిపారు. ఎస్పీ ఆదేశాలతో జగిత్యాల సీసీఎస్ సీఐ లక్ష్మీనారాయణ టీం, మేడిపల్లి పోలీసులు కలిసి దాడి చేసినట్లు పేర్కొన్నారు. రూ. 4 లక్షల 50 వేల నగదు, కారు, బైక్, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే, స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నంబర్ ప్లేట్ లేని 5 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోరుట్ల, జూలై 22: పట్టణంలోని బిలాల్‌పురా 11 కేవీ ఫీడర్ పరిధిలో ఆదివారం మరమ్మతులు చేపడుతున్నట్లు ఏఈ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలోని రాంనగర్‌కాలనీ, ఎస్కోనిగుట్ట, బిలాల్‌పురా, అయ్యప్ప గుట్ట, వేములవాడ రోడ్డు ప్రాంతాలకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్, జూన్ 22: మల్లాపూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన సహకారంతో ఈనెల 25న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఆయన లయన్స్‌క్లబ్ సభ్యులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తోట రాజారం, మాజీ అధ్యక్షులు రుద్ర రాంప్రసాద్, కనుక సంజీవ్, నాయకులు సత్యనారాయణ, మహేశ్, నారాయణ, శంకర్, అశోక్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, రాజేందర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు వినతి

మల్లాపూర్, జూన్ 22: మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని వీడీసీ అధ్యక్షుడు సంగ గంగరాజం యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు శనివారం ఎంపీడీవో రాజేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగు, వర్షపు నీరు నిలిచి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని విన్నవించారు.

ఆర్డీవోకు వినతి

మల్యాల, జూన్ 22: మండలంలోని లంబాడిపల్లి నుంచి దోమలకుంట వైపు వెళ్లే దారిలో ఎక్స్‌కవేటర్‌తో తవ్విన వారిపై చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్డీవోతో పాటు మల్యాల తహసీల్దార్‌కు లంబాడిపల్లి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. దారిలో కందకం తీయడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని వినతి పత్రంలో పేర్కొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు

మేడిపల్లి, జూన్ 22: భీమారం మండల వెంకట్రావుపేట గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు బంగారు దీపక్ శనివారం జగిత్యాలలో కలెక్టర్ సత్యప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

తాండ్యాలలో ఎరువుల గోదాం ప్రారంభం

ఎరువుల గోదాం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్, జూన్ 22: కథలాపూర్ మండలం తాండ్యాల గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఎరువుల గోదామును శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. గ్రామానికి చెందిన గోపు మహేశ్ ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో మృతి చెందగా, బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం చెక్కు అందజేశారు. పంట రుణం రూ. 2 లక్షలు మాఫీ అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో రైతులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కథలాపూర్, మేడిపల్లి మండలాలకు సాగునీరందించేందుకు సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనులకు మొదటి విడుతలోనే ప్రాధాన్యతనిస్తామని పేర్కొన్నారు. తాండ్రాలలో ఎస్‌బీఐ ఏర్పాటు విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగ